క్లుప్తంగా

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 11వవార్డు అర్బన్‌కాలనీలో గేటువాల్ చాంబర్లపై మూతలు లేకపోవడంతో నీరు కలుషితం అవుతుందని, వెంటనే వాటిపై మూతలు అమర్చాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండంపల్లి సత్తయ్య శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. మూతలు లేకపోవడంతో చెత్తాచెదారం అందులో పడి నీరు కలుషితం అవుతుందని వివరించారు.

ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదగిరి



చండూరు : పట్టణానికి చెందిన అన్నెపర్తి యాదగిరిని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు పోతెపాక సాంబయ్య, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కిషోర్‌కుమార్‌కు ఇండియన్ ఐకాన్ అవార్డు



అవార్డు అందజేస్తున్న ఏపీ మంత్రులు

నల్లగొండ టౌన్ : పట్టణానికి చెందిన ఆర్ముడు రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ పల్లె కిషోర్‌కుమార్‌కు రాజమండ్రిలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్రబాబు ఇండియన్ ఐకాన్ జాతీయ అవార్డును శనివారం అందజేశారు. కిషోర్‌కుమార్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు కళారంగంలో రాణిస్తున్నందుకుగాను రాజమండ్రికి చెందిన ఫిలాన్‌తోపిక్ సొసైటీ వారు అవార్డుకు ఎంపిక చేశారు.

పాఠశాల పేరెంట్స్ నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

నార్కట్‌పల్లి : కట్టంగూర్ మండలానికి చెందిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో కొనసాగుతుంది. శనివారం ఆ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పేరెంట్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోక చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా బీపంగి సుమలత, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము యాదగిరి, సహాయ కార్యదర్శిగా సైదులు, కోశాధికారిగా పోకల కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రుద్రవరం దశరథ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీకి పాఠశాల హెచ్‌ఎం శమంతకమణి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాజియా బేగం, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

వృద్ధురాలికి ఆశ్రయం కల్పించిన అధికారులు



వృద్ధురాలిని ఆశ్రమానికి తరలిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

మునుగోడు : మండల కేంద్రంలో కొద్ది రోజులుగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఓ వృద్ధురాలిని అధికారులు చేరదీసి ఓ వృద్ధాశ్రమానికి తరలించారు. శనివారం సాక్షి దినపత్రికలో అభాగ్యురాలికి ఆశ్రయం కల్పించరూ అనే కథనాన్ని ప్రచురించగా అందుకు కలెక్టర్ నారాయణరెడ్డి స్పందించి వెంటనే ఆ వృద్ధాలికి ఆశ్రయం కల్పించాలని స్త్రీ శిశు, వికలాంగుల సంక్షేమ అధికారులకు సూచించారు. వెంటనే వారు స్పందించి మహిళా, శిశు వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ అధికారి ఎం.నాగిరెడ్డి ఓ ప్రత్యేక వాహనంలో సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామంలో గల శ్రీఅన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ అనాథ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో చేరిపించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

సెయింట్ ఆల్ఫోన్సెస్‌లో డైమండ్ జూబ్లీ వేడుక

రామగిరి(నల్లగొండ) : నల్లగొండలోని సెయింట్ ఆల్ఫోన్సస్ హైస్కూల్‌లో డైమండ్ జూబ్లీ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ హృదయ్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, ఎంఈఓ ఆరుంధతి తదితరులు ఉన్నారు.

నిర్మాణ లోపం.. ప్రజలకు శాపం

- అండర్ బ్రిడ్జిలో నిలుస్తున్న వర్షపునీరు
- రాకపోకలకు తప్పని ఇక్కట్లు
- శాశ్వత చర్యలు చేపట్టాలని వాహనదారుల డిమాండ్



ఇనుపాములలోని అండర్‌పాస్ వంతెన వద్ద నిలిచిన వర్షంనీరు



అండర్ బ్రిడ్జిలో నీరు నిల్వడంతో డివైడర్‌పై నుంచి హైవే దాటుతున్న వాహనదారులు (ఫైల్)

కేతేపల్లి : అండర్‌పాస్ వంతెన నిర్మాణం పూర్తయితే తమ గ్రామాలకు వెళ్లేందుకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనుకున్న వాహనదారులకు మళ్లీ కొత్త సమస్య ఏర్పడింది. 65వనంబర్ జాతీయ రహదారిపై కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన వంతెన (క్యాటిల్ అండర్‌పాస్) కింద వర్షపునీరు చేరుతుంది. చిన్నపాటి వర్షం వచ్చినా అండర్‌పాస్‌లో మోకాలు లోతు నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నకిరేకల్ పట్టణం నుంచి ఇనుపాముల గ్రామం మీదుగా మండలంలోని బండపాలెం, కొండకిందిగూడెం, చెర్కుపల్లి, తుంగతుర్తి గ్రామాలతో పాటు మాడ్గులపల్లి, తిప్పర్తి మండలాల్లోని దాదాపు మరో పది గ్రామాలకు చెందిన వారు రాకపోకలు సాగిస్తున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి నకిరేకల్ పట్టణానికి వచ్చే వాహనదారులు సైతం ఈ అండర్‌పాస్ వంతెన గుండా రోడ్డు దాటాల్సి ఉంది. అయితే 2010లో జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించిన సమయంలో జీఎమ్మార్ సంస్థ ఇనుపాముల వద్ద అండర్‌పాస్ వంతెన నిర్మించలేదు. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనదారులు ఇనుపాముల వద్ద రోడ్డును దాటే క్రమంలో పలుమార్లు ప్రమాదాల బారిన పడ్డారు. రోడ్డును విస్తరించిన నాటి నుంచి ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో 20మంది మృత్యువాత పడగా మరో వంద మంది వరకు గాయాలపాలయ్యారు. దీంతో ఇనుపాముల బస్‌స్టేజీ వద్ద అండర్‌పాస్ నిర్మించాలని గ్రామస్తులు ఆందోళనలు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులకు, జీఎమ్మార్, ఎన్‌హెచ్ఏఐ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు.

క్యాటిల్ అండర్‌పాస్ నిర్మాణం..

గ్రామస్తుల ఆందోళనతో దిగివచ్చిన సంబంధిత కాంట్రాక్టు అధికార యంత్రాంగం ఇనుపాముల వద్ద పశువులు, ఎడ్లబండ్లు, ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు, ఖాళీ ట్రాక్టర్లు మాత్రమే వెళ్లేందుకు వీలుగా మూడేళ్ల కిత్రం క్యాటిల్ అండర్‌పాస్ వంతెనను నిర్మించారు. అండర్‌పాస్ వంతెన నిర్మించాలంటే వంతెన నిర్మించే ప్రాంతానికి రెండు వైపులా ముందుగా మట్టితో ఎత్తుగా కట్టపోసి నిర్మాణం చేపట్టాలి. కానీ ఇక్కడ మాత్రం వంతెన నిర్మాణం చేపట్టే ప్రాంతంలో హైవేను అడ్డంగా దాదాపు 15అడుగుల లోతు తవ్వారు. అనంతరం తవ్విన చోట స్లాబ్ వేసి హైవేకు సమాంతరంగా ఇరువైపులా పది అడుగుల వరకు అండర్‌పాస్ వంతెన వరకు సర్వీసు రోడ్లు నిర్మించారు.

చినుకు పడితే రాకపోకలు బంద్..

సర్వీసురోడ్ల కంటే దిగువన వంతెన ఉండటంతో కొద్దిపాటి వర్షాలకే ఈ వంతెన కింద వరదనీరు చేరుతుంది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడాల్సివస్తుంది. మోకాలిలోతు నీరు నిలిచి ఉండడంతో ద్విచక్ర వాహనదారులు, నకిరేకల్ పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఈవంతెన కింద నుంచి ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన వద్ద వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ఏటా వర్షాకాలంలో ఇబ్బందులే



ప్రతి ఏటా వర్షాకాలంలో అండర్‌పాస్ వంతెనలో నీరు నిలిచి రోజుల తరబడి ఇబ్బందులు పడాల్సివస్తుంది. వంతెన కింది నుంచి రాకపోకలకు వీలు కాకపోవడంతో నడిచి వెళ్లేవారు, ద్విచక్ర వాహనదారులు డివైడర్‌పై నుంచి హైవేను దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

– మీసాల రాజ్మిని, ఇనుపాముల

సాగునీరు అందించే వరకు పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని, అప్పటి వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016లో జీఓఎంఎస్ నంబర్ 107ద్వారా అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకో అర టీఎంసీ చొప్పున 60రోజుల్లో 30టీఎంసీలను మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించి అభివృద్ధి చేయాలని నిర్ణయించిందన్నారు. రిజర్వాయర్లకు సంబంధించి పనులు కొంత మేరకు జరిగినా కీలకమైన డీపీఆర్‌ను ఆమోదించకపోవడంతో పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేసేంత వరకు దశల వారీగా తమ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 12నుంచి 19వరకు గ్రామాల వారీగా సంతకాల సేకరణ, 20నుంచి 26వరకు తహసీల్దార్ కార్యాలయాల వద్ద రిలే దీక్షలు, సేకరించిన సంతకాలను సెప్టెంబర్ 2న కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, లక్ష్మీనారాయణ, మహేష్, దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత



బాధితులకు సెల్‌ఫోన్లు అందజేసి మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ క్రైం : జిల్లాలో పోగొట్టుకున్న, చోరీ గురైన రూ.10లక్షల విలువైన 50మంది సెల్‌ఫోన్లను పోలీసులు పట్టుకుని బాధితులకు అందజేశారు. అందుకు సంబంధించిన వివరాలను శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శివరాంరెడ్డి వెల్లడించారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితులంతా ఆయా పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్) ద్వారా వెతికి బాధితులకు అందజేసామన్నారు. గత రెండు నెలల్లో 50మంది సెల్‌ఫోన్లు పోయినట్లు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు అందగా కానిస్టేబుల్ బాలకోటి ద్వారా సీఈఐఆర్ పోర్టల్‌లో వెతికి చోరీకి గురైన, పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ఫోన్ పోయిన బాధితులు ఐఎంఈఐ నంబర్‌తో ఫిర్యా దు చేయాలన్నారు. సమావేశంలో సీఐ దానియేల్, ఎస్ఐ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలలో అరకొరగా అమలు చేసి అసలు హామీలను అటకెక్కించారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 8మాసాలు కావోస్తున్నా పాలనలో అలసత్వం కనిపిస్తోందన్నారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టాదారు పాస్‌పుస్తకం కలిగిన ప్రతి రైతులకు రుణమాఫీ చేస్తామని నేడు రేషన్‌కార్డు ముడిపెట్టడం సరైంది కాదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గానికి వందల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేశామన్నారు. 100పడకల ఆస్పత్రి, రోడ్లు, శ్మశాన వాటికలు పలు అభివృద్ధి పనులు కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. తమ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్‌పై అధికార పార్టీ వారు అవిశ్వాసానికి నోటీసు ఇవ్వడం సరైంది కాదని, తమ పార్టీకి చెందిన వారితో నోటీసుపై బలవంతంగా సంతకాలు చేయించారని ఆరోపించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సోమ యాదగిరి, పల్లె విజయ్, నడికుడి వెంకటేశ్వర్లు, గుర్రం గణేష్, రాచకొండ వెంకన్నగౌడ్, చొగోని శంకర్, వెంకన్న పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితం ముగింపు



మాట్లాడుతున్న ఏఎస్పీ రాములు నాయక్

నల్లగొండ క్రైం : మాదక ద్రవ్యాలతో జీవితాలు అర్థాంతరంగా ముగుస్తాయని ఏఎస్పీ రాములునాయక్ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు, గంజాయి తీసుకుంటే కలిగే అనారోగ్య సమస్యలు, ఆర్థిక, సామాజిక అంశాలపై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన అవగాహన కల్పించారు. వివిధ ప్రాంతాల్లో గంజాయి తాగుతూ పట్టుబడిన 80 మంది యువకులకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గంజాయి తాగడం వల్ల శరీరంలో ఆరు నెలల పాటు రసాయన అవశేషాలు తీవ్ర చెడు ప్రభావం చూపుతాయన్నారు. పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. గంజాయి అమ్మేవారు, సేవించేవారి సమాచారాన్ని 8712670266 ఫోన్ ద్వారా చేరవేయాలని.. వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ నాగరాజు, సంతోష్, టూటౌన్ ఎస్ఐ నాగరాజు, ధర్మ, క్రాంతి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరెల్లి చంద్రశేఖర్

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పార్టీ నాయకులు కలిసికట్టుగా పోరాటం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని కాలనీలలో నెలకొన్న వివిధ సమస్యలపై కార్యకర్తలు పోరాటం చేసి క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేయాలన్నారు. నల్లగొండ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, దాయం భూపాల్‌రెడ్డి, పోతేపాక సాంబయ్య, ఫకీర్ మోహన్‌రెడ్డి, చింత ముత్యాలరావు, వంగూరి రాఖీ, పెరిక మునికుమార్, మహేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం ప్రాజెక్టుకు యాదగిరిరెడ్డి పేరుపెట్టాలి



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

శాలిగౌరారం : మండలంలోని శాలిగౌరారం ప్రాజెక్టుకు దివంగత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రాజెక్టు నీటి సంఘం మాజీ చైర్మన్ చామల యాదగిరిరెడ్డి పేరు పెట్టాలని మండలంలోని శాలిగౌరారం, గురుజాల గ్రామానికి చెందిన పలువురు నాయకులు కోరారు. ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ కన్వీనర్ మారం గోనారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు చామల వెంకటరమణారెడ్డి, నిరంజన్‌రెడ్డి, గూని వెంకటయ్య, చందు, పడాల రమేశ్, లొడంగి మహేశ్ తదితరులు ఉన్నారు.

చెక్కుల అందజేత

కనగల్ : మండలంలోని జి యడవల్లి గ్రామానికి చెందిన 11మంది బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి శనివారం వారి కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక వరం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్నాటి గిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొర్వి శంకర్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పర్సనబోయిన రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశం, మత్స్యశాఖ సెక్రటరీ సైదులు, కర్నాటి వెంకన్న, పోలే శ్రీరాములు, గౌని నరేష్, కాడింగు దేవేందర్, కర్నాటి సత్తి, కొర్వి సైదులు, జిల్లా జనార్దన్, నాగరాజు, మండలి స్వామి, కొర్వి సిద్దు, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా అభియాన్'ను విజయవంతం చేయాలి

కట్టంగూర్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు గ్రామాల్లో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటిపై ఈనెల 10నుంచి 15వరకు జాతీయ జెండా ఎగురవేయాలన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల : వెలిమినేడులో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల : గ్రామాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చి నిధులు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, మాజీ ఎంపీటీసీ దేశబోయిన స్వరూప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు బట్టు అయిలేష్, చింతకింది వెంకటేష్, గోలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ..

మండలంలో వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న పలువురు బాధితులను ఎమ్మెల్యే వీరేశం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాలలో మాజీ సర్పంచ్‌లు వడ్డెపల్లి శ్రీశైలం, జనగాం రవీందర్‌గౌడ్, మండల నాయకులు ఆవుల యాదయ్య, గుండ్రాంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ బండ క్రిష్టయ్య, బండ అంజయ్య, దుబ్బ కుమార్, దోర్నాల రామచంద్రం, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

నకిరేకల్ : సీఎం సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెలే వేముల వీరేశం అన్నారు. శనివారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో కేతేపల్లి, రామన్నపేట మండలాల్లోని 126మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి రూ.59.9లక్షల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో రామన్నపేట, కట్టంగూరు, నకిరేకల్ మండలాల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కంపసాటి శ్రీనివాస్, నకిరేకంటి ఏసుపాదం, నాయకులు గాదగోని కొండయ్య, నకిరేకంటి నరేందర్, గాజుల సుకన్య, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, చొగోని శ్రీనివాస్, రమేష్ ఉన్నారు.

ముస్లిం, మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి

నార్కట్‌పల్లి : ముస్లిం, మైనార్టీల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలో ముస్లిం ఐక్య కార్యాచరణ సమైక్య వేదిక ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నార్కట్‌పల్లి, కట్టంగూర్, అమ్మనబోలు, అక్కెనపల్లి, రామన్నపేట, అయిటిపాముల, ఏపీ లింగోటం గ్రామాలకు చెందిన ముస్లిం మైనార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎండీ సర్వర్‌అలీ, కైసర్, అమీన్, అక్రమ్, సన్నేసాబ్, లతీఫ్‌ఖాన్, సమీర్‌మోబిన్, సయ్యద్‌బాషా ఉన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాదగోని శ్రీనివాస్‌గౌడ్

కనగల్ : మండలంలోని దోరెపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం, ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, బూత్ అధ్యక్షులు భైరగోని శేఖర్, మారగోని సురేష్, మాదగోని బాలకృష్ణ, మాదగోని ఏడుకొండలు, సముద్రాల మల్లేష్, రమేష్, మాదగోని అశోక్, సైదులు, శ్రవణ్, నరేందర్, చిన్నపాక అశోక్, సింహం, సుదర్శన్, వెంకన్న, బక్క సైదులు, పగిళ్ల నర్సింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనకు ఆకర్షితులై చేరారు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నకిరేకల్ : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, గాదగోని కొండయ్య, నకిరేకంటి నరేందర్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే వీరేశం ఆధ్వర్యంలో నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలనే ఆలోచనతో పలువురు కాంగ్రెస్‌లోకి వచ్చారన్నారు. పట్టణాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టబోతున్నామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, చొగోని రజితశ్రీను, చొగోని రాములమ్మసైదులు, పన్నాల పావనిశ్రీనివాస్‌రెడ్డి, యాసారం లక్ష్మీవెంకన్న, వంటిపాక సోమలక్ష్మి, బానోతు వెంకన్న, గర్శకోటి సైదులు, చొగోని అఖిల లక్ష్మీనారాయణ, రాచకొండ సునీల్‌గౌడ్, సునీతరవీందర్ ఉన్నారు.

రేపు నకిరేకల్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం

- క్యాంపుకు తరలిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

నకిరేకల్ : నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ (బీఆర్‌ఎస్)పై సోమవారం అవిశ్వాస తీర్మాణం పెట్టనున్నారు. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ 16మంది కౌన్సిలర్లను శనివారం క్యాంపుకు తరలించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పలువురు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. 20వార్డులకు గాను గతంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలు గెలుచుకుని చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులను దక్కించుకుంది. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా వేముల వీరేశం విజయం సాధించడంతో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కాంగ్రెస్ దక్కించుకోవాలని దృష్టి సారించారు. 20వార్డులకు గాను వైస్ చైర్‌పర్సన్‌తో సహ 16మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ వైపు ఉండడంతో గత నెల 22న చైర్మన్‌పై అవిశ్వాసానికి కలెక్టర్‌కు నోటీసు అందజేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఈనెల 12న ఉదయం 11.30గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగే అవిశ్వాసానికి హాజర్‌కావాలని ఇటీవల నోటీస్‌లు అందజేశారు. తాజాగా ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరగణం 16మంది కౌన్సిలర్లను క్యాంపులో భాగంగా శ్రీశైలంకు తరలించారు. వారందరూ నేరుగా సోమవారం అవిశ్వాస తీర్మాణ పెట్టనున్నారు. క్యాంప్‌కు వెళ్లిన వారిలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, గాజుల సుకన్యశ్రీనివాస్, చొగోని రజితశ్రీను, చొగోని రాములమ్మసైదులు, పన్నాల పావనిశ్రీనివాస్‌రెడ్డి, యాసారం లక్ష్మీవెంకన్న, వంటిపాక సోమలక్ష్మి, బానోతు వెంకన్న, దైద స్వప్న, గడ్డం స్వామి, గర్శకోటి సైదులు, మట్టిపల్లి కవితవీరు, చొగోని అఖిలలక్ష్మీనారాయణ, రాచకొండ సునీల్‌గౌడ్, పోతుల సునీత రవీందర్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టూటౌన్ : పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అసోసియేషన్ సహాధ్యక్షుడు బి.మోహన్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని పెన్షనర్ల భవన్‌లో నిర్వహించిన రిటైర్డ్ ఉద్యోగుల మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మండల అధ్యక్షుడు గజవెల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి యాద వాసుదేవ్, జే.పుల్లయ్య, జి.సుధాకర్, ఆంజనేయులు, మహేశ్వరి, రమేష్, భిక్షం ఉన్నారు.

పాఠశాలకు కస్తూరి ఫౌండేషన్ చేయూత

కనగల్ : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ గోడలపై బొమ్మలు వేయించడంతో పాటు ల్యాబ్ మెటీరియల్, మైక్‌సెట్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు స్వప్న ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం కస్తూరి శ్రీచరణ్ మాట్లాడారు. అనంతరం ఆయన పాఠశాలలోని విద్యార్థినులకు నోట్‌బుక్స్, స్టేషనరీ సామగ్రి, జూట్‌బాగ్స్, గ్రామర్ బుక్స్, డిక్షనరీ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరందాసు సంతోష్, ఫౌండేషన్ సభ్యులు కంచర్ల రామకృష్ణ, మహేష్, పిన్నింటి నరేందర్‌రెడ్డి, సమ్మిడి నవీన్‌రెడ్డి, మేకల అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాలు,పెన్నుల పంపిణీ

కనగల్ : మండలంలోని రేగట్టె ప్రాథమిక పాఠశాలలోని 100మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన వేముల చంద్రమౌళి జ్ఞాపకార్థంగా ఆయన సతీమణి నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జాన్‌ఖాన్, ఏఎపీ చైర్మన్ రమాదేవి, సీఆర్‌పీ సంతోష్‌కుమార్, ప్రకాష్‌గౌడ్, గీతాంజలి, గిరిజ తదితరులున్నారు.

సిమెంట్ బెంచీల బహూకరణ

మర్రిగూడ : మండలంలోని సరంపేటతండా మాజీ సర్పంచ్ రమావత్ న్యానునాయక్ కుమారులు అశోక్, కృష్ణ ఆర్‌ఎన్‌ఎన్ ఫౌండేషన్ ద్వారా శనివారం సరంపేటతండాలో, మండల పోలీస్‌స్టేషన్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో సిమెంట్ బెంచీలను బహూకరించారు. మున్ముందు ఆర్‌ఎన్‌ఎన్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమావత్ శ్రీనునాయక్, విజయ్‌కుమార్, ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్ : పట్టణంలోని న్యూవిజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన నేషనల్ కరాటే చాంపియన్ షిప్‌లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బి.అశోక్‌కుమార్ శనివారం తెలిపారు. గోల్డ్‌మెడల్ సాధించిన వారిలో 6వతరగతి విద్యార్థులు పూర్ణచంద్ర, వికాస్, వరుణ్‌సందేష్, సాయిసహస్ర, దీపిక, సహస్ర, 8వతరగతి విద్యార్థులు సూర్యతేజ, గౌతమ్, రాజ్‌కుమార్, 9వతరగతి నుంచి రాంచరణ్, 7వతరగతి నుంచి సిగ్న, తేజశ్రీ, చంద్రశ్రీ, వందన్, దీక్షిత, అర్చన ఉన్నారు.

శివశంకర్‌కు ఘన నివాళి

నకిరేకల్ : పట్టణంలో మున్నూరుకాపు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సకినాల రవి ఆధ్వర్యంలో శనివారం కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి జస్టిస్ పుంజాల శివశంకర్ 95జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో లగిశెట్టి సత్యనారాయణ, వెంకటనారాయణ, రాజేష్, శ్రీను, యాదగిరి ఉన్నారు.